సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

జగిత్యాల అర్బన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గురువారం పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. జగిత్యాల పట్టణానికి చెందిన కోరుట్ల శేఖర్‌కు, చల్‌గల్ గ్రామానికి చెందిన వేముల శిరీషకు, నాగునూరు గ్రామానికి చెందిన చిట్నేని ప్రతాప్ రావుకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందించారు. అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందన్నారు.

పాఠ్య పుస్తకాలు అందేదెన్నడో..?



జగిత్యాల కేజీబీవీ ఇంటర్ కళాశాల

- ఏం చదవాలో అర్థం కాక ఇంటర్ విద్యార్థుల అయోమయం
- కొత్తగా అప్‌గ్రేడ్ అయిన కేజీబీవీ కళాశాలల్లో ముందుకు సాగని బోధన
- జిల్లాలో 15 కేజీబీవీ కళాశాలలు

జగిత్యాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పాఠ్య పుస్తకాలు అందక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థులకు అందాల్సిన ఇంటర్ పాఠ్యపుస్తకాలు కస్తూర్బా విద్యాలయాల్లో ఇప్పటి వరకు అందలేదు. విద్యార్థినులు చదివేందుకు, అధ్యాపకులు బోధించే పాఠాలు అర్థమయ్యేందుకు పాఠ్యపుస్తకాలు కీలకం. ఈనెల ఒకటో తేదీనుంచి కళాశాలల్లో తరగతులు ప్రారంభం కాగా, పుస్తకాలు లేక ఏ పాఠం విన్నామో, ఏం చదవాలో, రాయాలో అర్థంకాక విద్యార్థులు అయోమ యానికి గురవుతున్నారు. జిల్లాలో 15 కేజీబీవీ కళాశాలల్లో ఇంటర్ విద్య కొనసాగుతోంది. ఇందులో 1,100మంది ఇంటర్ ప్రథమ, ద్వితీయ



సంవత్సర విద్యార్థులున్నారు.

● పాత పుస్తకాలతోనే సర్దుబాటు

కేజీబీవీల్లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ, కంప్యూటర్ సైన్స్ కోర్సులు ప్రవేశపెట్టారు. ఆయా కోర్సుల్లో చేరిన విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాల్సి ఉంటుంది. అయితే ఇప్పటి వరకు ఒక్క పుస్తకం కూడా రాలేదు. దీంతో కొన్ని చోట్ల పాత పుస్తకాలను సర్దుబాటు చేశారు. ఒకరిద్దరికి కలిపి చదువుకొమ్మని అధ్యాపకులు చెబుతున్నారు.

● కొత్త కేజీబీవీల్లో మరిన్ని అవస్థలు..

కొత్తగా ఇంటర్ ప్రవేశపెట్టిన కేజీబీవీల్లో పుస్తకాలు లేక బోధన ముందుకు సాగడం లేదు. సందేహాలు నివృత్తి చేసుకోలేని పరిస్థితిని విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా మరో 120 కేజీబీవీలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో జగిత్యాల జిల్లాలో 16 కేజీబీవీలు ఉండగా ఏడు కేజీబీవీలు కళాశాలలుగా పనిచేస్తున్నాయి. వీటికి తోడు ప్రస్తుత విద్యా సంవత్సరం ఐదు పాఠశాలలు ఇంటర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ అయ్యాయి. దీంతో మొత్తం 12 కేజీబీవీలో ఇంటర్ విద్యా బోధన జరుగుతోంది. ప్రస్తుత విద్యా సంవత్సరం ధర్మపురి, కథలాపూర్, మల్లాపూర్, మల్యాల, మేడిపల్లి కేజీబీవీలను ఇంటర్ కళాశాలుగా అప్‌గ్రేడ్ చేశారు. ఈ కళాశాలల్లో పుస్తకాల జాడ కనిపించడం లేదు.

● ఫలితాలపై ప్రభావం చూపే ప్రమాదం..

గతయేడాది ఇంటర్‌ఫలితాల్లో కస్తూర్బా విద్యాలయాలు ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఈసారైనా ప్రత్యేక కార్యాచరణతో బోధన చేపట్టాలని అధికారులు భావించారు. కానీ పుస్తకాలు ఇంతవరకు రాకపోవడంతో ఫలితాలపై ప్రభావం పడే అవకాశం లేకపోలేదని సంబంధిత

మిగతా 8లో

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

● కలెక్టర్ సత్యప్రసాద్



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో టీబీ ముక్త్ భారత్ అభియాన్, కాలానుగుణ వ్యాధులపై జిల్లాస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అందరినీ స్ర్కీనింగ్ చేయాలన్నారు. టీబీ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లయితే అవసరమైన చికిత్స అందించాలన్నారు. గ్రామ, పట్టణంలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులను అరికట్టాలన్నారు. గత సంవత్సరం సమర్థవంతంగా, సమన్వయంతో పనిచేసి డెంగ్యూ ఇతర సీజనల్ వ్యాధులను ఎదుర్కొనడంలో సఫలీకృతమయ్యామని తెలిపారు.

ఇంటింటికీ తిరిగి జ్వర సర్వే నిర్వహించడంతో పాటు ప్రతి రోజు డ్రై డే పాటించాలని కలెక్టర్ సూచించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిలువలు ఏమైనా ఉంటే వెంటనే తొలగించాలని ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. వారానికి ఒకసారి సర్వే ఫలితాలను క్రోడీకరించి, తీసుకోవలసిన చర్యల గురించి నివేదికలు తయారు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. గ్రామ సెక్రెటరీలు, మున్సిపల్ కమిషనర్‌లు ఫాగింగ్ మిషన్స్ సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. వరదల సమయంలో ఏవైనా ప్రాంతాలు ముంపునకు గురైనట్లయితే వారిని తరలించడానికి అనుకూలమైన సురక్షిత ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని సూచించారు. హాస్టల్స్, పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో ప్రమోద్ కుమార్, ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ జైపాల్‌రెడ్డి పలువురు వైద్యాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

మలేషియా సదస్సుకు జిల్లావాసి



రాజిరెడ్డి

జగిత్యాల, జూలై3 (ఆంధ్రజ్యోతి): గల్ఫ్ కార్మికుల స్థితిగతులపై మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో జరుగుతున్న వలస కార్మికుల అంతర్జాతీయ సదస్సుకు జగిత్యాల జిల్లావాసి, ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయిండ్ల రాజిరెడ్డి హాజరు కానున్నారు. ఈ నెల 4 నుంచి బిల్డింగ్ అండ్ వుడ్ వర్కర్స్ ఇంటర్నేషనల్ (బిడబ్ల్యూఐ) అనే అంతర్జాతీయ కార్మిక సమాఖ్య, గ్లోబల్ ఆర్గనైజింగ్ అకాడమి (జీఓఏ) సంయుక్తంగా మూడు రోజులు వలస కార్మికుల సదస్సు నిర్వహిస్తున్నది. కార్మికుల వలసలు పెద్దఎత్తున జరుగుతున్న ఆసియా, గల్ఫ్ దేశాల పరిస్థితులపై చర్చ జరుగుతుందని రాజిరెడ్డి తెలిపారు.

దుబ్బ రాజన్న ఆలయ కమిటీ నియామకం

సారంగాపూర్, జూలై, 3 (ఆంధ్రజ్యోతి): దుబ్బ రాజన్న ఆలయ నూతనకమిటీ నియామక ఉత్తర్వులను గురువారం దేవాదయ ధర్మాదాయ శాఖ జారీ చేసింది. కమిటీ సభ్యులుగా కోండ్ర రాంచందర్ రెడ్డి, వాసం శ్రీనివాస్, ఉరుమడ్ల పోషాలు, రంగు శంకర్, పంగ కిష్టయ్య, మతలపురం శంకర్, పిన్నం సత్యం, కొలపాక రవి, చెట్ల శేఖర్, సూర సత్యనారాయణరెడ్డి, మూనుక గంగవ్వ, నియామకం అయ్యారు. ఈసందర్భంగా దేవాదాయశాఖ మంత్రి కొండాసురేఖ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మాజీ మంత్రి జీవన్‌రెడ్డికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎరువుల దుకాణం తనిఖీ

ఇబ్రహీంపట్నం, జూలై3 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గల ఎరువుల దుకాణాన్ని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలో ఉన్న ఎరువుల వివరాలు, ఈపాస్ మిషన్‌లో అమ్మకా లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 80 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో ఉంచామ న్నారు. రైతులు తమకు అవసరమైన మేరకే యూరియా కొనుగోలు చేసి సహకరించాలని ఆయన కోరారు.

'టీబీ ముక్త్ భారత్‌ను విజయవంతం చేయాలి'

రాయికల్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని విజయవంత చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ అన్నారు. రాయికల్ మండలంలోని అయోధ్య ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. గ్రామాల్లో నిర్వహించిన శిబిరాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. వర్షాకాలంలో సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సతీష్ కుమార్, హెచ్ఈవో సాగర్ రావు, సూపర్‌వైజర్లు ఇల్లెందుల శ్రీనివాస్, మన్కిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాల పెంపునకు శిక్షణ

జగిత్యాల అగ్రికల్చర్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జగిత్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు టాటా స్త్రైవ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌తో అవగాహన కుదుర్చుకుందని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. ఒప్పందం ప్రకారం కళాశాల గ్రాడ్యుయేట్స్‌కు టాటా స్త్రైవ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ సెక్టార్‌లో బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్‌గా పని చేయుటకు కావల్సిన శిక్షణ ఇస్తాయన్నారు. 42 రోజుల పాటు సాగే ఈ శిక్షణలో విద్యార్థులకు ఉచిత భోజన, హాస్టల్ వసతి కల్పిస్తామన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ప్రదానం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామకృష్ణ, కో ఆర్డినేటర్ నీరజ, మెంటార్ తిరుపతి, డా. ప్రమోద్ కుమార్, చంద్రయ్య, రహీమ్‌తో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రతినిధి కట్కం రాజశేఖర్ తదితరులున్నారు.

బీజేపీ మండల కమిటీ

రాయికల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతాపార్టీ రాయికల్ మండల కమిటీని గురువారం జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు ఆదేశాల మేరకు నియమించారు. ఉపాధ్యక్షులుగా మోత్కూరి శ్రీనివాస్, ఉడుత రవీందర్, వట్టిమల్ల శ్రీనివాస్, సంకోజి మహేష్‌లను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బండారి సాయిరాజ్ గౌడ్, కార్యదర్శులుగా సుంకిశాల సత్తయ్య, గడ్డం సబిత, నల్లాల శేఖర్, మూడవెల్లి వేణు, కోశాధికారిగా చింత రాజేష్‌తో పాటు 15 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు ఆకుల మహేష్ నియామక పత్రాలు అందజేశారు.

'అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం'



పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

భీమారం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. భీమారం మండల కేంద్రంలో రూ.36 లక్షలతో మూడు అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు, ఒడ్యాడ్ గ్రామంలో రూ.20లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. మన్నెగూడెం గ్రామానికి చెందిన అందె రజితకు రూ.1,55,630, మోత్కురావుపేటకు చెందిన పోగుల రాజవ్వ అనే మహిళా సంఘ సభ్యురాలుకు బీమా చెక్కును అందజేశారు. వెంకట్రావుపేట ప్రభుత్వ పాఠశాలలో ప్రహరీ గోడ, పెయింటింగ్, గేటు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఇన్‌చార్జి ఏపీఎం రత్నాకర్, సీసీలు, వీవోఏలు, మహిళా సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

కథలాపూర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : ఆలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని సిరికొండలో గురువారం రాత్రి రేణుకా ఎల్లమ్మ ఆలయానికి రూ.50 లక్షలు, రాజరాజేశ్వరస్వామి ఆలయంకు రూ.50 లక్షలు సీజీఎఫ్ గ్రాంటు కింద మంజూరైన ప్రొసీడింగ్‌లను అందజేసిన అనంతరం మాట్లాడారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని అన్నారు. సూరమ్మ చెరువును గత పాలకులు విస్మరించగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.6కోట్లతో పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం భూషణరావుపేట ఎంపీటీసీ ఎలేటి మారుతి తల్లి రాజు ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య, మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, రేహాన్, ఏఎంసీ డైరెక్టర్ వాకిటి రాజరెడ్డి, గడ్డం స్వామిరెడ్డి, పురుకుటపు తిరుపతిరెడ్డి, చిన్నారెడ్డి ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

● మున్సిపల్ ప్రత్యేకాధికారి, అదనపు కలెక్టర్ బీఎస్ లత



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ శ్రీలత

మెట్‌పల్లిటౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మెట్‌పల్లి పట్టణంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ ప్రత్యేకాధికారి, అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత అధికారులకు సూచించారు. గురువారం పట్టణంలోని 12,13వ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను అమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు వచ్చిన లబ్ధిదారులు త్వరగా నిర్మాణం చేపట్టాలని అన్నారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల కూల్చివేత పనులను పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా విద్యను అందించాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి.మోహన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ఆర్‌ఐ అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

మొహర్రం వేడుకలు



ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

కోరుట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కోరుట్ల పట్టణంలో జరుగుతున్న మొహర్రం వేడుకల్లో గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు. పట్టణంలోని అయిలాపూర్ వద్ద నిర్వహిస్తున్న మొహర్రం వేడుకలో పీరాల వద్ద ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పేర్ల సత్యం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గెల్లె గంగాధర్, అన్వర్, ప్రభు పాల్గొన్నారు.

'పట్టణ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు'

మెట్‌పల్లిటౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పట్టణ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గురువారం పట్టణంలోని 17వ, 24వ వార్డుల్లోని మార్కెట్ పీరీల వద్ద, కటికె సంఘం భవనం వద్ద రెండు బోరుబావుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు సుధాకర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బంగారికాళ్ల కిషోర్, సత్యనారయణ, ఆకుల ప్రవీణ్, వకీల్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాలు'



కరపత్రం ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

జగిత్యాల అగ్రికల్చర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విద్యా రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ విమర్శించారు. ఈనెల 12నుంచి కరీంనగర్‌లో నిర్వహించనున్న పీడీఎస్‌యూ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక తరగతుల కరపత్రాన్ని గురువారం జగిత్యాలలో ఆవిష్కరించారు. అనంతరం కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు నిబంధనలు తుంగలో తొక్కి ధనార్జనే ధ్యేయంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నా యన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలన్నారు. ఫీజు బకాయిలతో విద్యార్థులకు ఉన్నత చదువులు ఆటంకంగా మారుతున్నాయన్నారు. ప్రజాప్రతినిధులు విద్యా రంగ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించకపోవడం విచారకరం అన్నారు. అందరికీ సమానమైన ఉచిత విద్య, వైద్యం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకు పీడీఎస్‌యూ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. పీడీ ఎస్‌యూ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక తరగతులను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ బాధ్యులు అభిరామ్, సాయి, వినయ్, కౌశిక్, శ్రీను, రామ్ రమేష్, రాజేష్, వినయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల ఆందోళన 6

వైద్యులు సమయపాలన పాటించాలి
● కలెక్టర్ సత్యప్రసాద్ 8

కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

మెట్‌పల్లి రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి చేయాలని పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని వేంపేట గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, తెలంగాణపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గంగాధర, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్సపొందుతూ మృతిచెందినట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. ఆయనకథనం ప్రకారం.. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన వేముల రవి(42), తన కొడుకు, తమ్ముడితో కలిసి టీఎస్ 21ఎఫ్ 0742నంబరు గల ద్విచక్రవాహనంపై గతనెల 30న కరీంనగర్ నుంచి జగిత్యాల వస్తున్నారు. వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని గంగాధర మండలం మధురానగర్ శివారులో కరీంనగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు(టీజీ 02టీ 1770) సైడు నుంచి ఢీకొట్టింది. దీంతో బైకుపైనున్న ముగ్గురు కిందపడగా రవికి బలమైన గాయాలతో తీవ్ర రక్తస్రావమైంది. గాయపడిన బాధితులను కరీంనగర్‌కు తరలించగా రవి చికిత్సపొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుడు రవి తండ్రి వేముల లచ్చయ్య ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఒంటరితనం భరించలేక బలవన్మరణం

ఇల్లంతకుంట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గాలిపల్లి గ్రామానికి చెందిన దండు శ్రీనివాస్(40) అనేవ్యక్తి ఒంటరితనం భరించలేక క్రిమిసంహారక మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. దండు శ్రీనివాస్ వివాహం అనంతరం కొద్దిరోజులకే విడాకులు తీసుకున్నాడు. గత 13 సంవత్సరాలుగా తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామంలో తన అక్క రాజవ్వ వద్ద ఉంటున్నాడు. కళ్లు సరిగా కనిపించకపోవడం, జీవితంపై విరక్తి చెంది రెండు రోజుల క్రితం తన అన్న ఉండే గాలిపల్లి గ్రామానికి వచ్చాడు. బుధవారం అర్ధరాత్రి ఇంట్లో క్రిమిసంహారక మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి అన్న ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పురుగుల మందు తాగిన మహిళ

● చికిత్స పొందుతూ మృతి

ఇల్లంతకుంట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిప్పాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఏగుర్ల శైలజ(28) అనే వివాహిత చికిత్స పొందుతు మృతిచెందింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. శైలజ బుధవారం ఇంట్లో క్రిమిసంహారక మందుతాగి అపస్మారక స్థితికి చేరుకోగా ఎల్లారెడ్డిపేటలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ గురువారం మృతిచెందింది. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతురాలికి 17 నెలల కుమారుడు ఉన్నాడు. ఎస్సై సిరిసిల్ల అశోక్‌ను వివాహిత మృతిపై వివరణ కోరగా ఎవరూ ఫిర్యాదు చేయలేదని తెలిపారు.

ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య

ధర్మపురి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి పట్టణంలోని ఒడ్డెరకాలనీకి చెందిన అలకొండ శ్రీవాణి(32) అనేవివాహిత బుధవారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ ఉదయ్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. బోయిన్‌పెల్లి మండలంలోని విలాసాగర్‌కు చెందిన శ్రీవాణికి 15ఏళ్లక్రితం ధర్మపురికిచెందిన అలకొండ సమ్మయ్యతో వివాహం జరిగింది. వివాహం జరిగిన కొత్తలో భార్యాభర్తల మధ్య గొడవల వల్ల పెద్దమనుషుల సమక్షంలో పరిష్కరించుకున్నారు. ఈనెల 2న ఇంటిలో పిల్లలతో గొడవపడి శ్రీవాణి క్షణికావేశంలో తనచీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుంది. చుట్టుపక్కల ఉన్న బంధువులు కిటికీలు పగులగొట్టి లోనికి ప్రవేశించి వెంటనే ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియదని అన్నారు. మృతురాలు శ్రీవాణి తండ్రి సంపంగి నర్సయ్య ఫిర్యాదు మేరకు శవపంచనామా జరిపి పోస్టుమార్టం కోసం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి పంపించినట్లు ఆయన తెలిపారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

రుద్రంగి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రుద్రంగి మండలకేంద్రం శివారులో గురువారం ఉదయం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. మండలకేంద్రం శివారులోని పల్లెప్రకృతి సమీపంలోని గుట్ట ప్రాంతంలో ఓచెట్టుకు ఉరివేసుకొని ఉన్న వ్యక్తి మృతదేహం లభ్యమైంది. గొర్లకాపరి ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికివెళ్లి పరిశీలించారు. మృతదేహం కుళ్లిపోవడంతో తల చెట్టుకు వేలాడుతుండగా, మొండెం కిందపడి గుర్తుపట్టలేని స్థితిలో ఉందని పోలీసులు తెలిపారు. మృతుడు ఫుల్ చేతుల షర్టు, నీలి రంగు డబ్బాల లుంగీ ధరించి ఉన్నాడు. మృతుడు సుమారు 30రోజుల క్రితంచనిపోయి ఉండవచ్చని ఎస్ఐ తెలిపారు. గుర్తుతెలియని, అనుమా నాస్పద మృతికింద కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


రెండు వేర్వేరు కేసుల్లో ముగ్గురు నిందితులకు జైలుశిక్ష

కరీంనగర్ క్రైం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ పోలీసు ఠాణాలో గతంలో నమోదైన రెండువేర్వేరు కేసుల్లో ముగ్గురు నిందితులకు జైలు శిక్ష విధిస్తూ గురువారం కరీంనగర్ సెకండ్ అడిషనల్ జెఎంఎఫ్‌సీ కోర్టు జడ్జి జె వెంకటసత్యరాజకిరణ్ తీర్పు వెలువరించారని కరీంనగర్ రూరల్ సీఐ ఎ నిరంజన్‌రెడ్డి తెలిపారు. వల్లంపహడ్‌కు చెందిన ఒడ్నాల రవీందర్ కొడుకుకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని 1లక్షా 20వేల రూపాయలు తీసుకుని మోసం చేసిన కేసులో నిందితులు వొడ్నాల శ్రీనివాస్, కరీంనగర్‌కు చెందిన పెంచాల మాధవ్‌లకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, 2 వేల రూపాయల జరిమానాను కోర్టు విధించిందని సీఐ తెలిపారు. అదే విధంగా కరీంనగర్ రూరల్ మండల పరిధిలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతికి కారణమైన లారీడ్రైవర్ మానకొండూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన మాదాసు తిరుపతికి కోర్టు ఏడాది జైలుశిక్ష, వెయ్యిరూపాయల జరిమానా విధించిందని సీఐ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ నేరాలకు పాల్పడిన నిందితులను అరెస్టు చేయడమే కాకుండా, వారికి తగిన శిక్షలు పడే విధంగా సాక్షులను కోర్టులో ప్రవేశపెడుతున్నా మని అన్నారు.

అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

రాయికల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాయికల్ మండలం కట్కాపూర్-తాట్లవాయి గ్రామాల మధ్య గురువారం ఆర్టీసీబస్సు అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. ప్రయాణికులకు ఎలాంటిగాయాలు కాకపో వడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. జగిత్యాల నుంచి దావన్‌పెల్లి వెళ్తున్న ఆర్టీసీబస్సు గురువారం సాయంత్రం దావన్‌పెల్లినుంచి తాట్ల వాయికి వస్తుండగా అదుపుతప్పి రోడ్డుకు పక్కకు దూసుకెళ్లింది. వర్షాల వల్ల రోడ్డు పూర్తిగా చెడిపోవడంతో బస్సు అదుపు తప్పిందని డ్రైవర్ తెలిపాడు.

మోతాదు మించితే ప్రమాదమే..



యూరియా వినియోగంపై అవగాహన సదస్సులు

రైతులను చైతన్యపరుస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

కోరుట్ల రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సాగులో మోతాదును మించి యూరియాను వినియోగిస్తే జరిగే నష్టాన్ని అన్నదాతలకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. వ్యవసాయ ప్రాంతీయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో ప్రతీ గ్రామంలో రైతులకు సాగులో పాటించాల్సిన మెళకువలపై అవగాహన కల్పిస్తూ చైతన్యం నింపుతున్నారు. ఏ పంటకు ఎప్పుడెప్పుడు ఎంత యూరియా వాడాలనే అంశాలపై రైతు వేదికల్లో సమావేశాలు నిర్వహిస్తు న్నారు. వివిధ క్లస్టర్లలో నమోదైన రైతు ఫోన్ నంబ ర్లకు మెస్సేజ్‌లు వచ్చేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

వరికి యూరియా వాడే విధానం..

వరి పంటకు మూడు దశల్లో యూరియా వాడాలి. నాటిన సమయంలో లేదా 20 రోజుల తరువాత ఎకరానికి 30 కిలోల యూరియా వేయాలని శాస్త్రవే త్తలు సూచిస్తున్నారు. రెండో దఫా 35 రోజుల నుంచి 40 రోజుల మధ్య 30 కిలోలు వాడాలి. మూడో వంతు యూరియా 55 నుంచి 60 రోజులకు గుత్తి ఏర్పడే దశలో 30కిలోలు వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

మొక్కజొన్న పంటకు...

ఎకరానికి 90 కిలోల నుంచి 100 కిలోలు వివిధ దశల్లో వేయాలి. విత్తే సమయంలో 20 కిలోల యూరియా, 25 రోజుల నుంచి 30 రోజుల వద్ద ఎదుగుదల దశలో 40 కిలోలు వాడాలి. 45 రోజుల నుంచి 50 రోజుల వద్ద పువ్వు దశలో 40 కిలోల యూరియాను వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

పసుపు పంటకు...

ఎకరానికి 60 కిలోలు వాడాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. మొలక వచ్చిన 30 రోజుల తర్వాత మొదటి మోతాదు 30 కిలోలు, 60 నుంచి 75 రోజుల సమయంలో రెండో విడత 30 కిలోల వాడాలని సూచి స్తున్నారు. ఎక్కువ నత్రజనక వాడకం వలన ఆకుల అభివృద్ధి ఎక్కు వై వేర్ల అభివృద్ధి తక్కువ అవుతుందని శాస్త్రవేత్తలు హెచ్చరి స్తున్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం

నాగమణి, మండల వ్యవసాయ అధికారి, కోరుట్ల



యూరియా వినియోగంపై గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం. అన్ని పంటల సాగుపై అవగాహన ఉండే విధంగా వ్యవసాయ శాస్త్రవేతలతో అవగాహన సదస్సులు నిర్వహిస్తూ అన్నదాతల్లో చైతన్యం నింపుతున్నారు. ప్రతి రైతుకు సాగులో మెళకువలు వివరిస్తున్నాం.

శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి

షమీనా, ఏఈవో




సాగులో మెళకువలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తున్నాం. అంతర్ పంటల సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నాం. రైతులు శాస్త్ర వేత్తల సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలి.



ఎస్సారెస్పీకి పెరుగుతున్న వరద

● ప్రాజెక్టులోకి 8,718 క్యూసెక్కుల నీరు రాక



శ్రీరాంసాగర్ ప్రాజెక్టు డ్యామ్

జగిత్యాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి గురువారం వరద నీరు పెరుగుతోంది. డ్యామ్‌లోకి 8,718 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు తోడు బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో గోదావరి నీరు ప్రాజెక్టులోకి వస్తోంది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీల సామర్థ్యంకు గానూ ప్రస్తుతం 17.103 టీఎంసీల నీరు నిల్వఉంది. గత యేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 11.126 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాగా మిషన్ భగీరథ అవసరాలకు, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 635 క్యూసెక్కుల నీటిని వదిలారు. జూన్1 నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టులోకి 6.080 టీఎంసీల వరద నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు నుంచి వివిధ అవసరాల నిమిత్తం 1.765 టీఎంసీల నీటిని వ్యయం చేశారు.

త్వరలో రాజన్న ఆలయ విస్తరణ పనులు

● గోశాల నిర్మాణానికి 40 ఎకరాల స్థల సేకరణ ● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయవిస్తరణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. తుని పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామితో కలిసి ఆయన రాజరాజేశ్వరస్వామిని గురువారం దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయట్రస్ట్ ఆధ్వర్యంలో పార్వతి రాజరాజేశ్వర అఖిలభారత వేదశాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సును ప్రారంభించారు. సదస్సులో భాగంగా వేదపండితులకు చతుర్వేద స్మార్త పరీక్షలు నిర్వహించి వారికి పట్టాలు అందజేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో తిరుమల తిరుపతిలో నిర్వహించే పరీక్షలు ఇప్పుడు రాజన్న సన్నిధిలో నిర్వహించడం ఈ ప్రాంతవాసుల అదృష్టమన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్షలు ఇక్కడ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇంతటి కార్యక్రమానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖకు ధన్యావాదాలు తెలుపుతున్నామన్నారు. భారతదేశం సంప్రదాయాలకు ప్రతీక అని, నాలుగు వేదాలు చదివే పాఠశాల కేవలం వేములవాడలోనే ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల దేశవ్యాప్తంగా రాజరాజేశ్వరస్వామి దేవస్థానానికి మరింత ప్రచారం లభిస్తుందన్నారు. రాజరాజేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకదృష్టి సారించిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో సువిశాలమైన గోశాల నిర్మాణానికి 40 ఎకరాల స్థలసేకరణ చేశామన్నారు. గత అసెంబ్లీ సమావేశాలలోనే వేములవాడలో వేద యూనివర్సిటీ ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరామన్నారు. తుని పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ రాజరాజేశ్వరస్వామి ఆలయం ప్రముఖపుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోందన్నారు. పలుమార్లు స్వామివారి దర్శనం చేసుకున్నామన్నారు. ప్రభుత్వం తలపెట్టిన ఆలయ అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా జరగాలన్నారు. ఆలయ ఈవో రాధాబాయి, ఆలయ అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న తుని పీఠాధిపతి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వైభవంగా జగన్నాథ రథయాత్ర



రాయికల్‌లో రథయాత్రలో పాల్గొన్న భక్తులు

రాయికల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాయికల్ పట్టణంలో గురువారం జగన్నాథ రథయాత్ర వైభవంగా జరిగింది. మెట్‌పల్లిలోని ఇస్కాన్ మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రథయాత్ర పట్టణంలోని బస్టాండ్ నుంచి ప్రారంభమై గాంధీ చౌక్, పటేల్ విగ్రహం మీదుగా మార్కండేయ దేవాలయ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి రథయాత్రలోపాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల ఆందోళన



ఇబ్రహీంపట్నంలో సహకార సంఘం వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

ఇబ్రహీంపట్నం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం వద్ద గురువారం యూరియా కోసం రైతులు ఆందోళనకు దిగారు. కొంతమందికే యూరియా ఇచ్చి స్టాక్ అయిపోయిందని సిబ్బంది చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం యూరియా కొరత లేకుండా చూడాలని ప్రభుత్వం ఆదేశించినా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి వేరుగా ఉందని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. సరిపడా యూరియా తెప్పించడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని రైతులు విమర్శించారు. ఈ విషయమై ప్రాథమిక సహకార సంఘం సీఈవోను వివరణ కోరగా కేంద్రానికి 450 సంచుల యూరియా వచ్చిందని, ఒక్కొక్క రైతుకు మూడు సంచుల చొప్పున ఇచ్చామన్నారు. రెండు రోజుల్లో రైతులకు సరిపడా యూరియా తెప్పిస్తున్నట్టు సీఈవో తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత



యజమానికి సెల్‌ఫోన్ అందజేస్తున్న కరీంనగర్ రూరల్ సీఐ ఎ నిరంజన్‌రెడ్డి

కరీంనగర్ క్రైం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రూరల్ పోలీసులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను గుర్తించి బాధితుడికి అందజేశారు. సప్తగిరికాలనీకి చెందిన అబ్దుల్‌రెహమాన్ తన స్మార్ట్‌ఫోన్‌ను 2024సెప్టెంబరు2న కరీంనగర్‌రూరల్ మండలం నగునూరు గ్రామంలో పోగొట్టుకున్నాడు. వెంటనే ఆయన రూరల్‌పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన రూరల్‌పోలీసులు, సీఈఐఆర్ టెక్నాలజీని ఉపయోగించి ఫోన్‌ఆచూకీ గుర్తించారు. పోగొట్టుకున్నఫోన్ కరీంనగర్‌లోని కశ్మీర్‌గడ్డప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. ఆ సెల్‌ఫోన్‌ను ఇప్పటివరకు ఉపయోగించిన వ్యక్తి ఫోన్‌ను పోలీసులకు అప్పగించాడు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న అబ్దుల్ రెహమాన్‌ను కరీంనగర్‌రూరల్ పోలీసుఠాణాకు పిలిపించారు. రూరల్ సీఐ ఏ నిరంజన్‌రెడ్డి ఫోన్‌ను తిరిగి అతడికి అప్పగించారు. ఫోన్‌ను ట్రేస్ చేయడంలో కృషిచేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ ప్రత్యేకంగా అభినందించారు.

ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్థులు

వీణవంక, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో గురువారం గ్రామస్థులు ఇసుకలారీలను అడ్డుకున్నారు. దాదాపు ఆరుగంటలపాటు లారీలను నిలిపివేశారు. కొండపాక గ్రామంలోని మానేరువాగు క్వారీలో తమ గ్రామస్థులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. వారంక్రితం ధర్నా చేసిన గ్రామ స్థులను అధికారులు క్వారీ యాజమానులతో మాట్లాడి ఉపాధి కల్పిస్తామని తెలిపారని అన్నారు. అయితే ఇప్పటి వరకు తమకు ఎలాంటి ఉపాధి కల్పించలేదని అన్నారు. ఆరు గంటలపాటు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు.



హిమ్మత్‌నగర్‌లో ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్థులు

మళ్లీ మొదలవనున్న కల్వర్టు కష్టాలు

● హైలెవల్ వంతెనలు నిర్మించాలని ప్రజల డిమాండ్

గన్నేరువరం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం మొదలవడంతో మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న లోలెవల్ కల్వర్టులతో ఈ ఏడాది కూడా కష్టాలు తప్పేలా లేవు. మండల కేంద్రంలోని చెరువువద్ద ఉన్న లోలెవల్ కల్వర్టు రెండువైపులా కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. వర్షాలు బాగా కురిసి చెరువు నిండి కల్వర్టుపై నీరు ప్రవహిస్తే కల్వర్టు కొట్టుకుపోయే పరిస్థితి నెలకొంది. ప్రతి వర్షాకాలం మండలంలోని జంగపల్లి నుంచి హన్మాజిపల్లి ఎక్స్‌రోడ్డు మధ్యలో ఉన్న లోలెవల్ కల్వర్టు, అలాగే పారువెల్ల నుంచి ఖాసింపేట గ్రామాల మధ్యన ఉన్న కల్వర్టు, గన్నేరువరం చెరువు వద్ద ఉన్నకల్వర్టువద్ద నీటి ప్రవాహం పెరిగి రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఇటీవల గుండ్లపల్లి నుంచి గునుకుల కొండాపూర్ వరకు నిర్మించిన డబుల్ రోడ్డులో సైతం గునుకుల కొండాపూర్‌వద్ద కల్వర్టు నిర్మించకుండానే మట్టినిపోసి వదిలేశారు. దీంతో చిన్నపాటి వర్షాలకే మట్టి రోడ్డుకు గండిపడుతోంది. భారీవర్షాలు కురిస్తే రోడ్డు కొట్టుకుపోయే ప్రమాదం పొంచి ఉన్నది. ప్రతియేడు ఆయాకల్వర్టులు దాటడా నికి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఆయా కల్వర్టుల వద్ద హైలెవల్ బ్రిడ్జిలను నిర్మించి సమస్యలను తీర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.



గన్నేరువరం చెరువు వద్ద ప్రమాదకరంగా రెండు వైపులా కుంగిన లోలెవల్ కల్వర్టు



గునుకుల కొండాపూర్ వద్ద వరద నీటితో గండికొట్టిన మట్టి రోడ్డు

రేపు ఉమ్మడి జిల్లా బాలికల ఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు

మార్కండేయకాలనీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఫుట్‌బాల్ జట్టు ఎంపికకు అర్హులైన అభ్యర్థులకు ఈనెల 5న గోదా వరిఖని సింగరేణి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పోటీలు నిర్వ హించనున్నట్టు ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గణపతి ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఆధార్‌కార్డు, వయసు ధ్రువీకరణ పత్రం, నాలుగు పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలు, ఫుట్‌బాల్ కిట్‌తో హాజరు కావాలని సూచించారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల9న మంచి ర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులు జనవరి 1, 2009 నుంచి డిసెంబర్ 31,2011మధ్య జన్మించిన వారు అర్హులని, ఇతర వివరాలకు 9550903088, 9908839896 నంబర్లో సంప్రదించాలని కోరారు.

60 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

● గొల్లపల్లిలో టాస్క్‌ఫోర్సు పోలీసుల దాడులు

● రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

ఎల్లారెడ్డిపేట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే కఠినచర్యలు తప్పవని టాస్క్‌ఫోర్సు సీఐ నటేశ్ హెచ్చరించారు. ఎస్పీ మహేశ్ బీ గితే ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లిలో బుధవారం స్థానిక పోలీసులతో కలిసి ఆయన మెరుపు దాడులు నిర్వహించారు. గ్రామంలోని బీనవేని దేవయ్య ఇంటిలో అక్రమంగా నిల్వచేసిన 60 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నారు. దేవయ్య తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇతర పట్టణాలకు తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్నాడని గుర్తించారు. పేదలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యం అక్రమ రవాణాచేస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. పేదల బియ్యంపై నిరంతరం నిఘాను తీవ్రతరం చేసి దాడులు నిర్వహించి అడ్డుకట్ట వేస్తామని పేర్కొన్నారు. ఎవరైనా పీడీఎస్ బియ్యం అమ్మిన, కొనుగోలు చేసిన తమకు ప్రజలు సమాచారం అందించాలని టాస్క్‌ఫోర్సు సీఐ నటేశ్ కోరారు. కేసు నమోదు చేశామని స్థానిక పోలీసులు వివరించారు. దాడుల్లో టాస్క్‌ఫోర్సు సిబ్బంది తిరుపతి, రాజేశ్, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



స్వాధీనపర్చుకున్న బియ్యం


shanthi TALKIES
MYTHRI
RELEASING TODAY
SIDDHARTH
SARATH KUMAR
3BHK
'Every Ordinary Family has an Extraordinary Story'
WRITER - DIRECTOR SRI GANESH
PRODUCED BY ARUN VISWA
PRODUCED BY ARUN VISWA


ప్రపంచవ్యాప్తంగా
నేడే
విడుదల
జురాసిక్ వరల్డ్
IN CINEMAS JULY 4
RELEASING IN ENGLISH, HINDI, TAMIL AND TELUGU
IN 3D
UNIVERSAL


ANIL SUNKARA PROUDLY PRESENTS
SKYLINE MOVIES
SHOW TIME
నేడే
విడుదల
WRITTEN & DIRECTED BY MADHAN DAKSHINAMOORTHY
PRODUCER
KISHORE GARIKIPATI (G K)


ప్రపంచవ్యాప్తంగా
జూలై
11
విడుదల
IT BEGINS
A JAMES GUNN FILM
DC STUDIOS
సూపర్‌మ్యాన్
SUPERMAN
ONLY IN CINEMAS JULY 11
IN ENGLISH, HINDI & TELUGU
IN 3D & IMAX 3D
REAL D 3D
Dolby Cinema
IMAX
WARNER BROS. PICTURES RELEASE THROUGH NVR CINEMA - 9966963111


SMT.ANITHA PRESENTS
SRI VENKATESWARA CREATIONS
DIL RAJU PRODUCTION
T SERIES
నేడే
విడుదల
NITHIIN
తమ్ముడు
SRIRAM VENU
RAJU SHIRISH
K V GUHAN B.AJANEESH LOKNATH SH.PRAWIN PUDI G M SEKHAR

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

రాయికల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రాయికల్ పట్టణంలోని వివేకవర్ధిని హైస్కూల్‌కు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు ప్లాస్టిక్ సంచి రహిత దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ సంచుల వల్ల కలిగే కాలుష్యం, నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని దుకాణ సముదాయాలకు వెళ్లి ప్లాస్టిక్ కవర్లు వద్దు... బట్ట సంచులే ముద్దు అనే నినాదంతో అవగాహన కల్పించారు.

గోరింటాకు వేడుకలు

జగిత్యాల అగ్రికల్చర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో గురువారం గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలు, సేవికాస సమితి, సేవాభారతి కార్యకర్తలు ఉత్సాహంగా పాటలు పాడుతూ గోరింటాకు వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో స్వప్న, రమ, స్రవంతి, స్వరూప, కవోష్ణ, కవిత, వర్షిణి, వైష్ణవి తదితరులున్నారు.

వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

జగిత్యాల అర్బన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వయోవృద్ధుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో చట్టం పకడ్బందిగా అమలవుతున్నదని జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా సీనియర్ సిటీజన్స్ జిల్లా శాఖాధ్వర్యంలో అదనపు కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ అధ్యక్షులు హరిఅశోక్ కుమార్, గౌరిశెట్టి విశ్వనాథం, పి. హన్మంత రెడ్డి, వెల్మల ప్రకాశ్ రావు, పూసల అశోక్ రావు, నాయిని సంజీవ రావు, ఎండి యాకూబ్, డిండిగాల విఠల్ పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సహాయం

కొడిమ్యాల, జూలై 3(ఆంధ్రజ్యోతి) : మండలంలోని తిప్పయ్యపల్లి ప్రాథమిక పాఠశాలలో 4తరగతి చదువుతున్న మోటం రిసిక అనే పేద విద్యార్థినికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్. సత్యం గురువారం 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ప్రధానోపాధ్యాయుని ఇద్దరు కూతుళ్ళు పాఠశాల విద్యార్థులకు ఉచితంగా విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు, తెలుగు, ఇంగ్లీష్ కాపీ రైటింగ్ బుక్కులు ఇతర వస్తువులను అందించగా ప్రధానోపాధ్యాయుడు అందించారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

కొడిమ్యాల, జూలై3(ఆంధ్రజ్యోతి) : హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ఈ నెల 4న కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనం బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలివేరి నారాయణగౌడ్, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్‌రెడ్డి కోరారు.

‘వైద్యులు సమయ పాలన పాటించాలి’

రాయికల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వైద్యులు సమయ పాలన పాటించాలని కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. రాయికల్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ, ఐపీ సేవలు, ల్యాబ్ రికార్డులు, ఐపీ రికార్డులు, మెడికల్ ఫార్మసీని పరిశీలించారు. ఆస్పత్రిలో అందుతున్న సేవల గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు మెరుగుపరుచాలని వైద్యులకు సూచించారు. రోజుకు ఎన్ని ఓపీలను చూస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. రోగులకు డైట్ ఫుడ్ అందించాలని, పాలు, ఇడ్లీ, బ్రెడ్, ఫ్రూట్స్, పోషకాహార పదార్థాలు అందించాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం ఇటిక్యాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్‌ను పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ, తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, ఆస్పత్రి సూపరింటెండెంట్ జంగిలి శశికాంత్ రెడ్డి, ఎంపీవో సుష్మా, సిబ్బంది పాల్గొన్నారు.


రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

పాఠశాలను సందర్శించిన కలెక్టర్

మండలంలోని బోర్నపెల్లిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో పరిశుభ్రత పాటించాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని గ్యాస్ పొయ్యి మీదనే చేయాలన్నారు. వంట సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. అలాగే కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. కిచెన్ గార్డెన్‌లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎంపీడీవో చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున, ఈఆర్‌వో లక్ష్మణ్‌రావు తదితరులు ఉన్నారు.

పాఠ్య పుస్తకాలు అందేదెన్నడో..?

(5వ పేజీ తరువాయి)

వర్గాలు అంటున్నాయి. కేజీబీవీలకు పాఠ్య పుస్తకాలు రాలేదన్న విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశామని, జిల్లాకు అవసరమైన ఇండెంట్ గతంలో పంపించామని, ముద్రణలో ఆలస్యం కారణంగా జాప్యం జరుగుతోందని సంబంధిత అధికారులు అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

పాఠ్య పుస్తకాల ఇబ్బంది లేదు

-ఎర్ర రజిత, ప్రత్యేకాధికారి, కేజీబీవీ, ఇబ్రహీంపట్నం



కేజీబీవీ కళాశాలలో పాఠ్య పుస్తకాల ఇబ్బంది ఎదురుకాకుండా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతీ యేటా జూలై, ఆగస్టు వరకు కళాశాలకు అందుతాయి. బోధనలో ఎలాంటి ఆటంకాలు ఎదురు కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం.

‘అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి’

మల్లాపూర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కృష్ణారావు అన్నారు. బడుగు బలహీన పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. గురువారం మండలంలోని సిర్పూర్ గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఏలాల జలపతిరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చిందన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళాలకు ఉచిత బస్సు సౌకర్యం, కరెంట్, పేద రైతులకు రుణమాఫీలు చేసిందన్నారు. అంబేద్కర్ ఆశయాలు కొనసాగించడానికి జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దం శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, నాయిని సురేష్, శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం మైపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, కొండ రాజేందర్, ఆనంద్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు


చిన్నమెట్‌పల్లిలో బోనాలతో ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు

కోరుట్ల రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : కోరుట్ల మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో గురువారం ఐదు చేతుల పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. గ్రామంలోని వివిధ కుల సంఘాల అధ్వర్యంలో ఐదు చేతుల పోచమ్మకు బోనాలను మహిళలు సమర్పించారు. బోనాలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపు నిర్వహించారు. పోతరాజులు నృత్యాలు ఆకట్టుకున్నాయి. మహిళలు బోనాలను పోచమ్మ దేవాలయం వద్ద ఉన్న మర్రి చెట్టు చుట్టు ప్రదక్షణాలను నిర్వహించి అమ్మవారి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయంలో పంటలు బాగా పండాలని పోతరాజులు ప్రత్యేక పూజలను నిర్వహించారు.

●**కథలాపూర్:** మండలంలోని ఇప్పపల్లిలో గురువారం పోచమ్మ బోనాల పండగ ఘనంగా జరిగింది. వివిధ కుల సంఘాలు గ్రామ శివారులో కొలువై పోచమ్మ ఆలయంకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురవీధుల వెంట బోనాలతో ఊరేగింపుగా వెళ్ళి నైవేద్యాలు సమర్పించారు. పోతరాజుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వర్షాలు పుష్కలంగా కురిసి పాడి, పంటలతో పల్లెలను పచ్చగా ఉంచాలని అమ్మవారిని గ్రామస్థులు వేడుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాగండ్ల రమేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ కోలి వసంతనరేందర్‌గౌడ్ ఉన్నారు.

●**మల్లాపూర్:** మండలంలోని మొగిలిపేట గ్రామంతో పాటు తదితర గ్రామాల్లో గురువారం పలువురు భక్తులు పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. పోతురాజుల విన్యాసాల నడుమ మహిళలు నెత్తిన బోనమెత్తుకొని చల్లగా చూడమ్మ నల్ల పోచమ్మ తల్లి అంటూ డప్పు చప్పుళ్ల నడుమ శోభాయాత్రగా అమ్మవారి ఆలయానికి వెళ్లి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

●**రాయికల్:** రాయికల్ పోచమ్మ దేవాలయానికి గురువారం భక్తులు పెద్దఎత్తున బోనాలు సమర్పించారు. ఇంటికో బోనంతో తరలివెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లాపాపలను చల్లంగా చూడాలని నైవేద్యాలు సమర్పించారు.


రాయికల్‌లో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలి

ధర్మపురి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక నమోదు చేయాలని ధర్మపురి ఎంఈవో సీతాలక్ష్మి అన్నారు. ధర్మపురి మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం గురువారం నిర్వహించారు. అనంతరం మండలంలో అత్యధిక నమోదు సాధించిన ధర్మపురి ప్రభుత్వ బాలుర, బాలికల, ప్రాథమికోన్నత, రాయపట్నం, రాజారం ప్రాథమికోన్నత పాఠశాలల హెచ్‌ఎంలను ఆమె సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌వో శంకరయ్య, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, ప్రభాకర్, మురళి పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలి

బుగ్గారం, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు రంగులు వేయటానికి ప్రత్యేక నిధులు కేటాయించి పనులు చేయించాలని మండల కాంగ్రెస్ నాయకులు గురువారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్, వెలుగొండ మాజీ సర్పంచ్ కొండపల్లి సంతోష్ రావు పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి

సారంగాపూర్. జూలై 3 (ఆంధ్రజ్యోతి) : వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీవో సీహెచ్ గంగాధర్ అన్నారు. గురువారం ఆయ గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో శ్రీలత, టీఏ శివ ప్రసాద్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

ధర్మపురి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి పట్టణానికి చెందిన బిల్డింగ్ కాంట్రాక్టర్ ఇందారపు వాసు గురువారం బీజేపీలో చేరారు. ధర్మారంలో జరిగిన నియోజకవర్గ సమావేశంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు సమక్షంలో ఆయన బీజేపీలో చేరారు.

ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి

-అదనపు కలెక్టర్ బీఎస్ లత


అదనపు కలెక్టర్ బీఎస్ లతను సన్మానిస్తున్న ఉద్యోగులు

జగిత్యాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులందరూ అంకితభావంతో, సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. ఇటీవల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నుంచి అదనపు కలెక్టర్‌గా పదోన్నతి పొందిన బీఎస్ లతను గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో పలువురు ఉద్యోగులు కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎండీ వకీలు, కలెక్టరేట్ కార్యాలయ ఏఓ షాదాబ్ హకీమ్, టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్‌రెడ్డి, కార్యదర్శి అమరేందర్ రెడ్డి, నాయకులు సాహేద్ బాబు, రవీందర్, రాజేశం, సుగుణాకర్, మధుకర్, శైలజ, శ్రావణి, ఇంద్రజ పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

ఇబ్రహీంపట్నం, జూలై 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని వర్షకొండ డబ్బా గ్రామాల మధ్య నిర్మించనున్న కల్వర్టు నిర్మాణానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, నాయకులు చిన్నారెడ్డి, నేమూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

మండలానికో బీసీ గురుకులం ఏర్పాటు చేయాలి

గొల్లపల్లి, జూలై3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మండలానికో బీసీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవ రామ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం గొల్లపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం బీసీ జనాభా ఉందన్నారు. చాలా కుటుంబాల్లో చదివించే ఆర్థిక స్తోమత లేక పిల్లలు కూలీలుగా మారుతున్నారని ఆవేదన చెందారు. యుద్ధ ప్రాతిపదికన మండలానికో కేజీ టు పీజీ వరకు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఉద్యోగుల సేవలు చిరస్మరణీయం

ఇబ్రహీంపట్నం, జూలై3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగుల సేవలు చిరస్మరణీయమని జడ్పీ సీఈవో గౌతంరెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం ఎంపీడీవో సాంబారి చంద్రశేఖర్ పదవీ విరమణ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డీఆర్‌డీవో పీడీ రఘువరన్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుని చంద్రశేఖర్ పనిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మదన్మోహన్, జడ్పీ డిప్యూటీ సీఈవో నరేష్, ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ ప్రసాద్, పెగడపల్లి ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

‘రోగికి మెరుగైన వైద్యం అందించాలి’

జగిత్యాల, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతంతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన జగిత్యాల పట్టణానికి చెందిన పులి నిర్మల అనే నిరుపేద రోగికి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎలగందుల రమణ కోరారు. బాధిత రోగి నిర్మల భర్త పులి పరశురామ్ దుబాయిలో కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. దుబాయ్ నుంచి వాట్సాప్ కాల్ ద్వారా సహాయం అందించాల్సిందిగా ఎమ్మెల్సీ ఎల్ రమణకు వివరించి వేడుకున్నాడు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ రమణ సంబంధిత ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి రోగికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

‘పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి నిధులు ఇవ్వాలి’

జగిత్యాల రూరల్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో గల పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సంఘ బాధ్యులు గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు తనవంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారని సంఘ బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొక్కుల గణేష్, గాజుల శ్రీనివాస్, మ్యాకల నారాయణ, బొమ్మకంటి గంగాధర్, సభ్యులు దీకొండ రమేష్, దీకొండ రాజేంధర్, చిన్నహన్మండ్లు, రాపెల్లి దశరథం, నర్సయ్య, గాజెంగి సంతోష్, ఆడెపు రాజన్న, సురేష్, చిలుక మల్లేశం, గాజెంగి రాజన్న, విజయ్, మ్యాకల రాజశేఖర్ తదితరులున్నారు.

ఉచితంగా దహన సంస్కారాలు నిర్వహించాలని వినతి

జగిత్యాల అగ్రికల్చర్, జూలై 3(ఆంధ్రజ్యోతి): జగిత్యాల పట్టణంలోని నిరుపేద కుటుంబాల్లో మరణించిన వారికి పురపాలక సంఘం ద్వారా ఉచిత దహన సంస్కారాలు నిర్వహించాలని భారత సురక్షా సమితి బాధ్యులు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ కమిషనర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి అమలుకు కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు ఏసీఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, సింగం గంగాధర్, వేముల దేవరాజం, బాశెట్టి ప్రభాకర్, ఎడ్మల వెంకట్‌రెడ్డి, బండారి మల్లిఖార్జున్, వీరన్న, కొత్తకొండ బాలన్న తదితరులున్నారు.

ఆసుపత్రి నుంచి గురుకుల విద్యార్థి డిశ్చార్జి

మెట్‌పల్లి రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాలలో అస్వస్థలకు గురైన నవనీత్ విద్యార్థి గురువారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయినట్లు ప్రిన్సిపాల్ మాధవీలత తెలిపారు. పాఠశాలలో బుధవారం రాత్రి కాలుకు దురద రావడంతో గమనించిన ప్రిన్సిపాల్ ముందస్తు చర్యల్లో భాగంగా కోరుట్లలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విద్యార్థికి చేసిన రక్త పరీక్షల్లో భయపడాల్సిన ప్రమాదం ఏమి లేదని వైద్యులు నిర్ధరించారని, నవనీత్ ఆరోగ్యం నిలకడగా ఉండడంతో వైద్యులు గురువారం ఉదయం ఇంటికి పంపించారని ప్రిన్సిపాల్ తెలిపారు.

గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు

మెట్‌పల్లి రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెద్దాపూర్ గ్రామ శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలురుల గురుకుల పాఠశాల, కళాశాలలోని విద్యార్థులకు డాక్టర్లు వైద్య పరీక్షలు చేశారు. గురువారం గురుకులంలో వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. గురుకులంలో కొంత మందికి జలుబు ఉన్నదని, వారికి మందులు అందజేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులు తెలియజేశారు. నెలకు రెండు నుంచి మూడు సార్లు వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ మాధవీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో యోకీన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పాల్గొన్నారు.

ఏఎంసీ కార్యదర్శిపై దాడి సరికాదు

మెట్‌పల్లి రూరల్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిపై దాడి చేయడం సరికాదని మెట్‌పల్లి ఏఎమ్‌సీ కార్యదర్శి ఇంద్రసేనరెడ్డి అన్నారు. కార్యదర్శుల రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ నరసింహరెడ్డి, కార్యదర్శి ముకరం ఆదేశాల మేరకు గురువారం మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో సిబ్బందితో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి కార్యదర్శి చేసిన దాడిని ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎంసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే కార్యదర్శులపై దాడి చేయడం సరికాదని, అధికారులతో స్నేహ భావంతో పనులు చేయించుకోని అభివృద్ధికి సహకరించాలన్నారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మధ్యహాన సమయంలో మార్కెట్ యార్డులో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ కార్యదర్శి ఇంద్రసేనరెడ్డి, సూపర్‌వైజర్ మేముల హరికృష్ణ, సురేందర్, కంప్యూటర్ ఆపరేటర్ సతీష్, ఎలిగేటి శ్రీనివాస్, నవీన్, విక్రమ్, వెంకటసాయి, శ్రీకాంత్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నియామకం

కొడిమ్యాల, జూలై3(ఆంధ్రజ్యోతి) : తురుకకాశీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా షేక్ చాంద్‌ను గురువారం సభ్యులు ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు షేక్ ఇమాం తెలిపారు. జనరల్ సెక్రటరీగా షేక్ వలీలను ఎన్నారు. తురుకకాశీనగర్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా యాద్ సాదుల్లా, జనరల్ సెక్రటరీగా షేక్ బాషా, కోశాధికారిగా సయ్యద్ కాల్యను ఎన్నుకున్నారు. నమిలికొండ గ్రామ తురుకకాశీ సంక్షేమ కమిటీ అధ్యక్షునిగా సయ్యద్ సత్తార్, జనరల్ సెక్రటరీగా సయ్యద్ సాదుల్లాను ఎన్నుకున్నారు. ఈ మూడు కమిటీలు తురుకకాశీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడే సాబ్ ఆదేశాలతో నియామకమైనట్లు జిల్లా అధ్యక్షుడు తెలిపారు.

ముదిరాజ్‌లు ఆర్థికంగా ఎదగాలి

వెల్గటూర్, జులై 3 (ఆంధ్రజ్యోతి): ముదిరాజ్‌లు ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మత్స్యకారుల సంక్షేమ సంఘం ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షురాలు బోయపోతుల వనిత శ్రీశైలం పేర్కొన్నారు. గురువారం వెల్గటూర్‌లో ఆమె మాట్లాడుతూ ముదిరాజ్ కార్పొరేషన్ వలన ముదిరాజ్ కులస్తులకు చేకూరే ప్రయోజనాలు వివరించారు. మత్స్యశాఖ సొసైటీలు, చేపల సొసైటీలు ముదిరాజ్ కులస్తులకు ఆదాయ మార్గాలని పేర్కొన్నారు.

●వెల్గటూర్ మండల ముదిరాజ్ కుల సంఘ అధ్యక్షునిగా రేగుల శంకరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా కొలకాని శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా అన్నవేణి తిరుపతి, కోశాధికారి మిర్యాల మల్లేశం ఎంపికయ్యారు.

‘ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలి’

మెట్‌పల్లిటౌన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు నీటి ట్యాంక్‌లను శుభ్రం చేస్తు పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన మంచినీటిని అందించాలని మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గురువారం పట్టణంలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా పట్టణంలోని వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేయడంతో పాటు పైపు లైను లీకేజీ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మంచినీటిని అందించడంతో పాటు ఓవర్‌ఫ్లో వాటర్‌ను మురికి కాలువలోకి పంపేందుకు కాలువను తవ్వించినట్లు తెలిపారు. తాగునీటిలో క్లోరినేషన్ శాతం సరైన నిష్పత్తిలో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్ర మంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ఏఈలు తిరుపతి,దీపక్, సిబ్బంది ముజీబ్, నిజాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ టి.మోహన్

‘తడి, పొడి చెత్తను వేరు చేయాలి’

కోరుట్ల, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : పట్టణ ప్రజలు తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించే విధంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్ అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వంద రోజు ప్రణాళికలో భాగంగా మున్సిపల్ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి వివిధ వార్డులలో నెలకొన్న సమస్యలతో పాటు వర్షకాలం తీసుకునే జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు. హోం కంపోస్టు తయారి విధానంపై అవగాన కల్పించాలన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను ప్రభుత్వాలు నిశేద్దించాయని వాటిని వాడితే వచ్చే అనార్థాలపై పట్టణ ప్రజలకు అవగాహన పెంపోందిలని అన్నారు. కాళీ ప్రదేశాలలో నీరు నిలువకుండా ఉండే విధంగా చర్యలు చెపట్టాలని అన్నారు. అనంతరం వార్డులలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులు కమీషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఏఈలు అరుణ్ కుమార్, లక్ష్మి, టీపీఎస్ రమ్య, ఆర్‌ఐ క్రాంతి, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఆశోక్, రాజేంద్రప్రసాద్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి


కథలాపూర్‌లో విద్యార్థుల మానవహారం

కథలాపూర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : గంజాయి, డ్రగ్స్, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, వాటి మోజులో పడి జీవితాన్ని చిత్తు చేసుకోవద్దని ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో మాస్ట్రో పాఠశాల విద్యార్థులు డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రయోజకులు కావాలనే ఉద్దేశ్యంతో కష్టపడి చదివిస్తున్నారని వారి కలలను కల్లలు చేయవద్దని హితవు పలికారు. గంజాయికి బానిసైన యువతకు భవిష్యత్ ఉండదని ఎవరైనా గంజాయి విక్రయిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చే వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించి డ్రగ్స్‌రహిత మండలంగా తీర్చిదిద్దే బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, ప్రిన్సిపాల్ ఆకుల రంజిత్, డైరెక్టర్ ఆకుల రాజేంధర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

● సంక్షిప్తం..

●మల్లాపూర్: మండలంలోని చిట్టపూర్ గ్రామంలో నూతన బోరు ఏర్పాటుకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సంధిరెడ్డి శ్రీనివాస్, పార్టీ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ ఎంపీపీ గౌరు నగేష్ పాల్గొన్నారు.

●కోరుట్ల : పట్టణంలోని సాయిబాబ దేవాలయంలో గురువారం వన మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటి అధ్యక్షుడు బాలే నర్సయ్య పాల్గొన్నారు.

●మెట్‌పల్లిటౌన్:సమగ్ర కుటుంబ సర్వేలో విజయం సాధించుటకు తమ వంతు కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందికి డ్యూటీ సర్టిఫికెట్‌లు అందజేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు మున్సిపల్ కమిషనర్ మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరసింహాచారి, ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్ పాల్గొన్నారు.

●కొడిమ్యాల: సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్‌లు ఇవ్వాలని గురువారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల శాఖ నాయకులు కోరుతూ ఎంపీడీవో ఇ. స్వరూపకు వినతి పత్రం అందించారు. తపస్ మండల అధ్యక్షుడు ఏనుగు ఆదిరెడ్డి, సభ్యులు గుడి భూపతిరెడ్డి, సాయిని అయిలయ్య, మిట్టపెల్లి దేవరాజం ఉన్నారు.

●ఇబ్రహీంపట్నం: మండలంలోని తిమ్మాపూర్ తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణారావు గురువారం భూమి పూజ చేశారు.

●కొడిమ్యాల: సంద్రల్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం మండల కాంగ్రెస్ నాయకుడు కొలకాని సత్యం నోట్ బుక్కులను, పెన్నులను అందించారు.

●మెట్‌పల్లి రూరల్: మెట్‌పల్లి నుంచి మండలంలోని జగ్గసాగర్ మీదుగా వేములవాడకు బస్సు సౌకర్యం కల్పించాలని బీఆర్ఎస్ నాయకులు పుల్ల జగన్‌గౌడ్, డాకూరి వెంకటేష్‌ల ఆధ్వర్యంలో గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కు వినతి పత్రం అందించారు.